


NCS IDNO: E20E71
వాస్తవాలకు ప్రతిరూపం
# జన సందేశం
JANASANDHESHAM/COM NEWS

సంపుటి : 4 సంచిక : 18 | 23-05-2025 | ఎడిటర్: పోశం నాగార్జున | పేజీలు - 6



## రాజీవ్ యువ వికాసం పథకంతో 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి..జూన్ 2న సాంక్షన్ పత్రాలు పంపిణీ: డిప్యూటీ సీఎం భట్టి

# బ్యాంకర్లు ఆర్థికసాయం చేస్తే..

## సమాజానికి మరింత ఉపయోగం

- బ్యాంకర్లు సామాజిక బాధ్యత కూడా తీసుకోవాలి
- ఉద్యోగాలతో పాటు యువత స్వయం ఉపాధికీ అవకాశం కల్పిస్తున్నాం
- అందుకే.. రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభిస్తున్నాం
- ఇప్పటికే.. రూ.6250 కోట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఇస్తుంది
- బ్యాంకర్లు ఆర్థికసాయం చేస్తే.. సమాజానికి మరింత ఉపయోగం :భట్టి విక్రమార్క





## హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తాం: కేంద్రమంత్రి కుమారస్వామి

ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకంకింద హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి తెలిపారు. రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి గురువారం ఓ ప్రకటన చేశారు. పీఎం ఈ-డ్రైవ్ కింద 11వేల ఈ- బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. పీఎం ఈ-డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

# పాక్‌ను మోకాళ్ల మీద కూర్చొబెట్టాం

## - అమెరికా.. అమెరికాలోనే ఉంది.. ట్రంప్‌ను 'కాల్' పెట్టనివ్వలేదు



'సిందూరం భగ్గుమంటే దాని ఫలితం ఎలా ఉంటుందో అందరూ చూశారు. ఏప్రిల్ 22న ఉగ్రదాడికి ప్రతిగా 22 నిమిషాల్లో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాం. ఉగ్రమూకలను మట్టిలో కలిపేశాం. నా సిరల్లో రక్తం కాదు సిందూరం ప్రవహిస్తోంది. పాక్‌లోని రహిమ్ యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది. అణుబెదిరింపులకు భారత్ ఇక ఏమాత్రం భయపడదు. పాక్‌తో ఎలాంటి వాణిజ్యం, చర్చలు ఉండవు. చర్చల మాట అంటూ వస్తే.. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించే. ఉగ్రదాడి జరిగితే.. పాక్ ఆర్మీ, ఆర్థికవ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మనం స్పష్టంచేశాం. మన దేశానికి న్యాయంగా చెందాల్సిన నీరు ఇక పాక్‌కు ప్రవహించదు. భారత ప్రజల జోలికివస్తే.. గట్టి గుణపాఠం తప్పదు" అని రాజస్థాన్ వేదికగా హెచ్చరికలు చేశారు.
"భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ కృషి జరుగుతోంది. ఈ దిశగా గత 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా పనిచేశాం.



## ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటిన "అగ్నివీరులు"..

- పాకిస్తాన్ దాడిని తిప్పికొట్టిన అగ్నివీరులు..
- కీలక సైనిక స్థావరాలను కాపాడిన యువ రక్తం..
- 3000 మంది అగ్నివీరులు పాల్గొన్నట్లు ద పేర్కొన్న రక్షణ శాఖ..
- వీరి సేవలపై ప్రశంసల వర్షం..




## కాళేశ్వరంపై విచారణ పూర్తయ్యాక.. నోటీసులు ఇవ్వడమేంటి : కేటీఆర్



కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఒక బ్యారేజీలో 2 పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ పగుళ్లకు బహుశా కాంగ్రెస్ వాళ్లే కారణం కావొచ్చని ఆరోపించారు. వాళ్లే మేడిగడ్డకు బాంబులు పెట్టారని అనుమానం వ్యక్తం చేశారు. కమీషన్ల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు.



## దసరా రోజు కొమురవెల్లి రైల్వేస్టేషన్ ప్రారంభం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణలో రైల్వేల అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట, కరీంనగర్, వరంగల్‌లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

బేగంపేట రైల్వే స్టేషన్‌లో మహిళలే పని చేయబోతున్నారని తెలిపారు. దేశంలో 1,300 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని తీసుకొచ్చినట్లు తెలిపారు.

## భారత్ బయోటెక్

# కలరా టీకా హిల్‌కాల్

- నోటి ద్వారా తీసుకునే టీకా
- క్లినికల్ పరీక్షల్లో విజయవంతం
- 20 కోట్ల డోసుల ఉత్పత్తికి సన్నాహాలు



# ఇంటర్ సప్ల మెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణం లో ప్రారంభం...

- జీపీఓ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ గా ఏర్పాట్లు.
- మిల్లర్లు వేగవంతంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి..
- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

**సూర్యాపేట జిల్లా జన సందేశం మే 22**
ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ప్రతిభ జూనియర్ కాలేజ్ లో జరుగుతున్న ఇంటర్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. జిపిఓ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.మే 25 న జరిగే జిపిఓ పరీక్ష నిర్వహణలో భాగంగా గురువారం సూర్యాపేట పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. మిల్లర్లు




వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. గురువారం చివ్వేంల మండలం వల్లభాపురం గ్రామంలోని జగన్మాత రైస్ ఇండస్ట్రీస్ ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్నందున ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని ధాన్యం దిగుమతి చేసుకొని లారీలను పంపించాలని మిలర్ల యజమాన్యానికి సూచించారు.అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ ఓ సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు ఉన్నారు.

# 'అమృత్ భారత్' రైల్వే స్టేషన్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభం..

- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,:



**న్యూఢిల్లి, జన సందేశం మే 22:**
తెలంగాణ రాష్టంలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్లుగా ఆధుణీ కరించి గురువారం దేశ ప్రధాని నరేంద్రమోడీ న్యూఢిల్లీలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా బేగంపేట స్టేషన్లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఆర్ అండ్ బీ, సీనిమా ఆటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజ్యసభ సభ్యులు ఎం అనిల్ కుమార్ ఆలేరు ఎమ్మెల్యే బి ఐలయ్య, పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచ కట్టు వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం, జనసందేశం, మే 22:**
రఘునాథపాలెం మండలం బాబోజీ తండా గ్రామానికి చెందిన ఆంగోతు లక్ష్మణ్- హరిత మరియు ఆంగోత్ వినోద్ కుమార్ - కళ్యాణి ల కుమారులు చిరంజీవులు రిత్విక్,సాత్విక్ , హర్షవర్ధన్ చైతు వర్ధన్ ల పంచ కట్టు వేడుక స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. తదనంతరం బంధువుల సమక్షంలోజరిగిన ఇష్టా గోష్టి కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా అనేక సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకుందని, దానిలో భాగంగా దాదాపు 30 సంవత్సరములు పైగా మాదిగ లు SC రిజర్వేషన్ కొరకు పోరాటం చేస్తున్నారని, ఏ ప్రభుత్వం కూడా



దాన్ని పట్టించుకోలేదని, ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకొని ఎస్సీ రిజర్వేషన్ ప్రకటించడం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా శాస్త్రీయ పద్ధతులలోతెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిపించి, బీసీ లకు 42% రిజర్వేషన్ ప్రకటించారని, ఇంకా రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించని ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తుందని మల్లి బాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ సాంక్రియా, ద్వాలి, భూక్య హరిదాసు ఝాన్సీ, భూక్య శ్రీను బానోత్ రామకృష్ణ, ధరావత్ అనురాధ, మాలోత్ బాలాజీ,భుక్యా నాగరాజు, మా లోతు గోపి, బద్దల సంగయ్య మేకల మహేష్ బాబు, భూక్య హరికృష్ణ తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి కి పంచామృత అభిషేకము



**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ జన సందేశం మే 22**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా "క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు బాల బోయిన వెంకటేశ్వర్లు. చింతకాయల అశోక్. గురవయ్య. వీరస్వామి. సైదులు. ముదుంబై లక్ష్మి. అనసూర్యమ్మ. పుష్ప. అరుణమ్మ. మరియు ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక హనుమాన్ జయంతి

- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు. శంకర్
- అలరించిన హనుమాన్ జయంతి భారీ బైక్ ర్యాలీ

**శ్రీకాకుళం, జనసందేశం, మే 22:**
మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక హనుమాన్ జయంతని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు. శంకర్ గురువారం అన్నారు. హనుమంతుని భక్తిభావం, కృతజ్ఞతాభావం, మానవుని జీవితం ఎలా ఉండాలో ప్రతీక ఈ బైక్ ర్యాలీ అన్నారు. శ్రీకాకుళం నలుమూలల నుండి ఆధ్యాత్మిక భావంతో తరలి వచ్చిన ప్రజానీకానికి, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, కార్యకర్తలకు అభినందన కృతజ్ఞతలన్నారు. గత ఐదారు



సంవత్సరాలనుండి శ్రీకాకుళంలో బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నారని, హనుమాన్ జయంతి బైక్ ర్యాలీ ముఖ్యంగా యువతను మేల్కొల్పటమే ముఖ్య ఉద్దేశ్యమని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, దేశ భక్తిని చాటి చెప్పటమే ఈ బారి బైక్ ర్యాలీనన్నారు. మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మనందరికీ ఉత్సహం, ఆనందం, భక్తి భావం, అంకితభావంతో ఉండటాన్ని నేర్పేధీ హనుమంతుడన్నారు. అలాంటి హనుమంతుని జయంతిని పురస్కరించి భారీ బైక్ ర్యాలీని 80 ఫీట్ రోడ్డు లో ప్రారంభించిన బజరంగబలి, విశ్వ హిందూ పరిషత్ వారికి ధన్యవాదాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర రావు, ఆర్ఎస్ఎస్ సభ్యులబృందం, గణేష్ గురూజీ, పూడి తిరుపతి రావు, ఇతర బిజెపి, కూటమి, జనసేన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బిజెపి అధికార బృందం, ఆధ్యాత్మిక బృందం, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కూటమి బృందం అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మృతి చెందిన తెలుగుదేశం కార్యకర్తకు ఆర్థిక సహాయం...



**శ్రీకాకుళం, జనసందేశం, మే 22:**
పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీయే కాక పార్టీ నాయకులు కూడా మేమున్నామంటూ ఆదుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మంగళవారం పిడుగుపాటుకు శ్రీకాకుళం పట్టణంలోని బుచ్చి పేటకు చెందిన గేదెల రాజారావు, మృతి చెందగా కుమారుడు నాగార్జున తీవ్ర గాయాలయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ కుటుంబం ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మానవత దృక్పథంతో 50 వేల రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పార్టీ కూడా ఆదుకుంటుందని పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీ మరియు నాయకులు కూడా ఈ విధంగా సహాయం చేయడం ప్రజలు ఎంత సంతోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి గిరిజ శంకర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వినడం నాయకత్వం, వాటిని పరిష్కరించడం సేవ -కొప్పుల నర్సింహ్మ రెడ్డి....

**హైదరాబాద్,జనసందేశం, మే 22:**
మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా సిరి హిల్స్ కాలనీలో జి హెచ్ యం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి కాలనీ లో ఉన్న సమస్యలను వీధి వీధినా పర్యటించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో పార్క్ స్థలం కబ్జా కాకుండా స్వయంగా కాలనీవాసులే ఒకతాటిపై ఉండి కాపాడుకోవడం మరియు పక్కనే ఉన్న మరొక పార్క్ సొంత నిధులతో భవనం నిర్మించుకోవడం కూడా హర్షించదగ్గ విషయమని వారిని అభినందించారు.కాలనీలో ఉన్న భూగర్భ డ్రైనేజీ మరియు ఇంకా కొన్ని లైన్లలో మిగిలి ఉన్న మంచినీరు సరఫరా పైప్ లైన్లు సమస్యపై జలమండలి అధికారులతో అతి తొందరలో మాట్లాడి వెంటనే



సాంక్షన్ చేయిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.కాలనీలో నూతనంగా నిర్మించుకున్న ఇల్లుబడ్డ ఇల్లుల వద్ద కరెంట్ స్తంభాలు మరియు విద్యుత్ దీపాలను అదేవిధంగా డ్రైనేజ్ మరియు వాటర్ లైన్ పూర్తయిన లైన్లో సీ.సీ రోడ్డును కూడా తొందరలో నిర్మించుకుందామని ఇంకా మిగిలిన సమస్యలను దశలవారీగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు నందికొండ రవీందర్ రెడ్డి, బి.శ్రీను,సర్వేశ్వర్ చారి,శంకర్ గౌడ్, ఆనంద్ రెడ్డి,బాల్ రెడ్డి, వెంకటేష్,వీర్ చందర్,ఆంజనేయులు మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంసుందర్-చామంతి లను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ....

**పాలేరు, జనసందేశం మే 22..**



కూసుమంచి మండలంలోని మంగళ్ తండా గ్రామంలోగురువారం తేజావత్ అమ్మి - హర్యా దంపతుల కుమారుడు శ్యాం సుందర్ సుందర్ - చామంతి నూతన వధూవరులను అక్షింతలు వేసి పాలేరు మాజీ శాసనసభ్యుల కందాళ ఉపేందర్ రెడ్డి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కూసుమంచి మండల బీఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, జనసందేశం, మే 22:**
మహిళ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.తిరుమలరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జె.క్రిష్ణ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 7,99,000/- రూపాయల భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేదుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.



# ఒంటెద్దు నరసింహారెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

- బి ఆర్ ఎస్ నాయకులు నోటికొచ్చిందల్లా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు
- హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు



**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ జన సందేశం మే 22**

గత పది సంవత్సరాలలో లక్షల కోట్లతో ప్రాజెక్టుల పేరు చెప్పి కమీషన్ లు దండుకున్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం, వారు నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా ఒక్క ఎకరానికి కూడా సరిగ్గా సాగునీరు అందియ్యలేదని కమీషన్ల కోసం కట్టుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు మన కళ్ళ ముందే కుప్పకూలిందని బి. ఆర్.ఎస్ ప్రభుత్వంలో సాగునీటి రంగంలో జరిగిన తప్పిదాలను సంబంధిత శాఖల ద్వారా సరి చేయుటకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారని హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో లేనంత వరి ధాన్యం దిగుబడి తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా దిగుబడి జరిగి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచడంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత్ర చాలా అమోఘమని.ప్రతి పేదవాడు ధనవంతుల్లా భోజనం చేయాలని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ లో 6 కేజీల సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశస్థాయిలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అది చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు నోటికొచ్చిందల్లా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని తన్నీరు మల్లికార్జున్ హెచ్చరించారు

పది సంవత్సరాలు పాలించిన కే.సీ.ఆర్ ప్రభుత్వం కమిషన్ల కోసం తప్పా సామాన్య ప్రజల అవసరాలకు ఉపయోగపడే ఎటువంటి పథకాలను ముందుకు తీసుకు రాలేదనివారి పార్టీ కార్యకర్తలను పరామర్శించడానికి వచ్చిన ఒంటెద్దు నరసింహారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శిస్తే జనంలో ఏదో గొప్ప వాళ్ళు చిత్రీకరించుకోవాలనే ఉద్దేశంగా మైకులు కనపడగానే ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతున్నారని సూర్యుని మీద ఉమ్ము వేస్తే తిరిగి వచ్చి ఉమ్ము వేసిన వారి మీదనే పడుతుందని ఒంటెద్దు నరసింహారెడ్డి గుర్తుంచుకోవాలన్నారు మరోసారి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద ఆ సందర్భంగా ప్రేలాపాలను చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు సహించరని మల్లికార్జున రావు అన్నారు

# ఉపాధి హామీ వ్యవసాయానికి ఊతం ఇచ్చేనా?








- ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం గ్రామీణ అభివృద్ధికి కొత్త దారి

**అనంతపురం, జనసందేశం, మే 22:**

భారతదేశంలో గ్రామీణ జీవన విధానం ప్రధానంగా వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుంది. కానీ వ్యవసాయంలో కూలీ లోటు, పెరిగిన వ్యయభారం, వలసలు వంటి సమస్యలు రైతులను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఇదే సమయంలో గ్రామీణ నిరుద్యోగానికి చెక్ పెట్టేందుకు కేంద్రం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమర్థవంతమైన సాధనంగా నిరూపితమవుతోంది. ఈ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, నీతి ఆయోగ్ సూచనల మేరకు కసరత్తు చేస్తున్నాయి.ఇటీవల ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాలు ఈ దిశగా ప్రయత్నాలు ప్రారంభించడం జరిగింది

అయితే, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానించడం వల్ల రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నప్పటికీ, పలు సవాళ్లు ఎదురయ్యే అవకాశమూ ఉంది. ఈ సందర్భంలో ఈ ప్రతిపాదన రైతుకు లాభమా? కూలీకి మేలా? లేక వ్యవసాయ రంగానికి భారం అవుతుందా? అన్న ప్రశ్నలు బలంగా నిలుస్తున్నాయి.

వ్యవసాయంతో అనుసంధానం లాభాలు

**కూలీల కొరతకు పరిష్కారం:**

సాగులో రైతులు ఎదుర్కొంటున్న కూలీల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది విత్తనాలు నాటడం, నాటు పనుల నుంచి, కొత దశలలో కూలీల కొరత రైతుకు భారం అవుతోంది. ఉపాధి హామీ కూలీలను వ్యవసాయ పనులకు వినియోగిస్తే పనివారు అందుబాటులోకి వస్తారు. రైతుకు ఎంతో సాయం అవుతుంది

**రైతుకు ఖర్చులపై ఉపశమనం:**

ఉపాధి హామీ కింద వేతనం ప్రభుత్వమే చెల్లిస్తే, రైతుకు సాగు వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం కలుగుతుంది. చిన్న, మధ్యతరహా రైతులకు ఇది ఎంతో సహాయపడుతుంది.

అధిక పంటల సాగుకు అవకాశం కూలీలు అందుబాటులో ఉంటే భూములు ఖాళీగా ఉండకుండా పంట సాగుకు ఉపయోగపడతాయి. ఇది ఆహార భద్రతను బలోపేతం చేస్తుంది.

**మౌలిక సదుపాయాల అభివృద్ధి:**

చెరువులు, కాలువలు, వంటి పనులతో పాటు,వ్యవసాయ మౌలిక సదుపాయాల నిర్మాణానికి ఉపాధి హామీ ద్వారా పని చేయించవచ్చు. దీని ద్వారా రైతులు చాలా లబ్ధి పొందే అవకాశం వుంది

**వలసల తగ్గింపు:**

స్థానికంగా ఉపాధి లభించటం వలసలను నిరోధిస్తుంది. ఇది సామాజిక స్థిరత్వానికి దోహదం చేస్తుంది.

అవరోధాలు

**నిబంధనల సంక్లిష్టత:**

ప్రస్తుత పథకం నిబంధనలతో వ్యవసాయ పనులను అనుసంధానించడం రైతుకు తల నొప్పిగా మారుతుంది. అవసరమైన సమయంలో పని చేయడం కష్టమవుతుంది.

**ప్రభుత్వాలపై ఆర్థిక భారం:**

వేతన భారం ప్రభుత్వాలపై పడుతుంది. దీన్ని దీర్ఘకాలంగా కొనసాగించడం సవాలుగా మారవచ్చు.

**నైపుణ్య లోపం:**

వ్యవసాయ పనులకు ప్రత్యేక నైపుణ్యం అవసరం. ఉపాధి హామీ కూలీలకు ఇది లోపించడంతో పనుల నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఎక్కువ వుంది

**సమయాపరమైన ఆలస్యం:**

ఉపాధి హామీ పనులు అనేక పరిపాలనా ప్రక్రియలతో నడుస్తాయి. ఇది రైతుకు కాలానుగుణంగా లేకపోతే నష్టాన్ని కలిగించే ప్రమాదం వుంటుంది

**జవాబుతారితనం లోపించడం:**

రైతు పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడితే వ్యవసాయంలో జవాబుదారితనం లోపించడం, బాధ్యతారాహిత్యం పెరగడం జరుగుతుంది కొన్ని పరిష్కార మార్గాలు వ్యవసాయానుసంధానిత ఉపాధి హామీ పథకాన్ని ప్రత్యేకంగా రూపొందించి, వ్యవసాయ పనులకు అనుకూలంగా షెడ్యూల్ ఏర్పాటు చేయాలి.రైతు సంఘాలు, మహిళా సంఘాల ద్వారా పనుల సమన్వయం జరిగేలా చేయాలి.కూలీలకు వ్యవసాయ నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా పనుల నాణ్యత మెరుగుపరచాలి.డిజిటల్ పరికరాలు, అప్లికేషన్ల ద్వారా పనుల మానిటరింగ్, వేతన చెల్లింపుల వేగవంతం చేయాలి.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానించడం కేవలం ఉద్యోగ కల్పనకు కాకుండా, వ్యవసాయాభివృద్ధికి, గ్రామీణ బలపడేందుకు దోహదపడే పంథాగా మారవచ్చు. కానీ ఈ మార్గంలో విజయం సాధించాలంటే రైతు అవసరాలకి అనుగుణంగా సవరణలు, పారదర్శక పాలన, స్థానిక సంస్థల భాగస్వామ్యం అత్యవసరం. అప్పుడు మాత్రమే ఇది వ్యవసాయ రంగాన్ని మళ్ళీ లాభదాయక మార్గంలో నడిపించే శక్తివంతమైన పథకంగా నిలుస్తుంది

జి. అజయ్ కుమార్
వ్యవసాయ నిపుణులు

# ఘనంగా స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు....

- తోటకూర వజ్రేష్ యాదవ్...



**మేడ్చల్, జనసందేశం మే 22..**

నియోజకవర్గంలోని ఉదేమర్రి లో నెలకొన్న శ్రీ హరిహర అక్కన్న మాదన్న దేవాలయం శ్రీ విష్ణు శ్రీ శివాలయం బ్రహ్మోత్సవాల వేడుకలలో గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ ఈఓ,అర్చకులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ మేరకు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. స్వామివారి కృప నియోజకవర్గం అందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉదేమర్రి నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్,ఆడెప్ ఉమా మహేశ్వరీ, మూడు చింతలపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, నాయకులు వెంకటేష్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందచేత....



**హైదరాబాద్, జనసందేశం, మే 22:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించవలసిందిగా వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి , కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ తుంకుంట మున్సిపల్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు..

- అభిషేకం, చాలీసా పారాయణము చేసిన భక్తులు..
- భక్తోత్సవంతో హనుమంతుడి ఊరేగింపు..



**పాలేరు, జనసందేశం,మే 22:**

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, హిందూ సంస్కృతి సంప్రదాయ ప్రకారం వేడుకలు నిర్వహించారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథన్ చార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి 21 రకాల అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తుల సమక్షంలో అభిషేకం జరిగింది. అనంతరం స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తూ శ్రీరామ నామస్మరణ పాటలతో భజనలు చేశారు.

**అంగరంగ వైభవంగా ఊరేగింపు..**

హనుమాన్ జయంతి సందర్భంగా జీళ్ళచెరువు గ్రామాల్లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి గ్రామం మొత్తం శ్రీ హనుమంతుని గ్రామ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్త భజన కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాలతో, భజన పాటలతో ఎంతో వైభవ్వేత్తంగా ఆంజనేయుడు ఊరేగింపు జరిగింది. వీధి వీధిన ఆంజనేయస్వామికి మహిళలు, భక్తులు జలాభిషేకాలు చేస్తూ పూజలు చేశారు. దీంతో గ్రామ మొత్తం జై హనుమాన్, జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అంబాల సైదులు, పెంద్ర అంజయ్య, చెన్నా వెంకన్న, చెన్న విజయ్ కుమార్, మల్లెల రవికుమార్, గోగుల అంజయ్య, బొడ్డు నరేందర్, చెన్న వీరభద్రం, బూర్లే రవి, దొంతగాని వీరబాబు, ఎల్లయ్య, గుద్దటి బీషు, మదూరి నర్సింహాచారి, గోపి అంజి తదితర భక్తులు పాల్గొన్నారు.

# కెఎస్ఆర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు..

**వర్ధన్నపేట, జనసందేశం, మే 22:**



నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు గట్టిగా కట్టుబడిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తాజాగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని కెఎస్ఆర్ కాలనీలో కోటి రూపాయల నిధులతో నిర్మించిన బీటీ రోడ్డును గురువారం మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు భారీగా హాజరై ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించారు. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు వినతులు చేసినా పట్టించుకోలేదని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం సమస్యను వివరించగానే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "మున్సిపల్ పరిధిలో విలీన గ్రామాల్లోని ప్రతి కాలనీకి అభివృద్ధి మాలినీ తప్పని బాధ్యతగా భావిస్తున్నాను. రాబోయే రోజుల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ లైన్లను అత్యాధునికంగా తీర్చిదిద్దుతాం. ప్రజలు కూడా అధికారులకు పూర్తి సహకారం అందించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి అనిల్ కుమార్, కాలనీ అధ్యక్షుడు లాలునాయక్, కార్యదర్శి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు బుద్దే పెద్దన్న, జన్ను సుధాకర్, జన్ను అరుణాకర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి...

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలి.
- జూన్ 2 లోగ పైలట్ మండలంలో దరఖాస్తులన్నింటికి పరిష్కారం చూపాలి
- ఎదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఎదులాపురం మునిసిపాలిటీ, పలు అభివృద్ధి పై సమీక్ష చేసిన మంత్రి పొంగులేటి.

**ఖమ్మం, జనసందేశం, మే 22:**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఏదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి పై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద మొదటి విడతగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా 875 ఇండ్లు మంజూరు చేయగా 475 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. 420 కి పైగా ఇండ్లు బేస్మెంట్ లెవల్ పూర్తి చేయగా మొదటి విడత లక్ష రూపాయలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం ఇండ్లు కట్టుకోవడానికి సిద్ధంగా లేని వారి నుండి అంగీకారం తీసుకొని అర్హులైన మరొకరికి మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్వాక్రా ద్వారా రుణాలు అవసరమయ్యే వారికి అందించాలని, డ్రాప్ అయ్యే వారిని రెండో విడతలో కేటాయించాలని అన్నారు. ప్రతి సోమవారం విడతల వారి డబ్బును మంజూరు చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. రెండో విడత క్రింద నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించగా, జిల్లాకు 17983 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లక్ష్యం కేటాయించామన్నారు. 12276 ఇండ్లకు సంబంధిత నియోజకవర్గాల నుండి మంజూరు కు ప్రతిపాదనలు రాగా ఇప్పటివరకు 7212 ఇండ్లు ఇంచార్జ్ మంత్రివర్యుల ఆమోదం పొంది, జాబితా అందిందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి, లబ్ధిదారుల జాబితా వచ్చే నెల మొదటి వారంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాలు ఖచ్చితంగా అమలు పర్చాలన్నారు. కడు పేదవారు, ఇండ్ల స్థలం లేనివారిని ఎంపిక చేయాలన్నారు. భూ భారతి-2025 క్రింద ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించామన్నారు. రెండో విడతగా జిల్లాలోని బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సుల ద్వారా 3264 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 1786 సాదా బైనామ దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. కోర్ట్ నుండి సాదా బైనామా విషయమై కేస్ వెకేట్ కాగానే, దరఖాస్తులు పరిష్కారం చేసేలా విచారణ లు, సర్వేలు పూర్తిచేసి, సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూమి, భూసేకర చేసిన భూమి విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అసైన్డ్ భూముల్లో ఉన్న పేదవారికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసిఎల్ఏ నుండి ఏలాంటి ఉత్తర్వులు కావాలన్న సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలోని ఎర్రుపాలెం మండలం మూలుగుమాడును రీ సర్వే కి పైలట్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. పైలట్ గ్రామంలో రీ సర్వే పూర్తిచేస్తే, భవిష్యత్తులో రాష్ట్ర మంతటికి రీ సర్వే కి సమస్యలు విషయమై క్లారిటీ వస్తుందన్నారు. రీ సర్వే లో ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, రీ సర్వే తో నక్ష తయారుతో మంచి జరుగుతుందా, సమస్యలు పరిష్కారం అవుతున్నాయా, ఎందరికి మంచి జరుగుతుంది వాస్తవ నివేదిక సమర్పించాలన్నారు. జూన్ 2 నుండి అన్ని మండలాల్లో సర్వేకి, మండలానికి 2 టీములు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో 465 మంది లైసెన్స్ సర్వేయర్లకు దరఖాస్తు చేశారని, రిటైర్, ప్రస్తుత సర్వేయర్లతో వీరందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణ సోమవారం నుండి ప్రారంభించాలని, శిక్షణకు జిల్లాలో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. ఏదులాపురం మునిసిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిదిద్దేదుకు చేపట్టాల్సిన పనుల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మునిసిపాలిటీలో 32 వార్డులు 60 వేల జనాభా ఉందన్నారు. పారిశుద్ధ్యం, పెండింగ్ బిల్లులు, అనుమతులపై దృష్టి పెట్టాలన్నారు. వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కావాల్సిన సిబ్బంది ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి, రక్షణ చేయాలన్నారు. త్రాగునీటి, రోడ్లు,



సదుపాయాల, హై టెన్షన్ వైర్ల తరలింపునకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన 28 మంది పేదవారికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. తక్కువ మొత్తంలో అందంగా మునిసిపాలిటీ ని తీర్చిదిద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల వేగవంతానికి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. భూ భారతి క్రింద పైలట్ మండలాల భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేశామన్నారు. ఎదులాపురం మునిసిపాలిటీ లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. మునిసిపాలిటీ అభివృద్ధి కి ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహాశీల్దార్లు వెంకటేశ్వర్లు, రమాదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ శ్రామిక జీవి..!

ప్రకృతి వైపరీత్యమై కాటేసినా...
రుధిరాన్ని చెమటధారలుగా మార్చి అదైర్య పడని నడకలతో బీడుబడిన భూముల్లో పచ్చని పైరులను పండించిన ఓ కృషీవల నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!



అర్ధరాత్రి అపరాత్రి అనక రోగమొచ్చినా నొప్పులొచ్చినా...
చట్టమొచ్చినా పక్కమొచ్చినా...
పచ్చని పైరు గొంతెండిన ప్రతిసారి గొంతు తడుపతూ కోత కోసే సమయానికి అనుకోని అతిథిలా వడగళ్ల వాన వచ్చి చేతికి వచ్చిన పంటను మింగేసి నప్పుడు కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!
ఆరుగాలం కష్టించి పంటను కంటికి రెప్పలా కాపాడుకొని పంటనంతా విపణికి తరలిస్తే అధికారుల నిర్లక్ష్యంతో
లారీల కొరత,గన్నీ సంచుల కొరత వల్ల ధాన్యం కాంట అటకెక్కి కూర్చొగా...
విశాదమంతా గుండెలో ఒంపుకుని కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!
పొలాల నడుమ పురుగుబూషిల నడుమ కాలం గడిపేస్తూ కష్టపడి తాను పస్తులు వుంటు,మనకు అన్నం ముద్ద నోట్లోకి అందిస్తున్న నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!
ప్రకృతి వైపరీత్యమై కాటేసినా మట్టినే నమ్ముకుని...
తొలకరి జల్లుకై ఎదురుచూసే ధైర్యానికి నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!
రైతే రాజుగా, రాజసంగా నిలవాలి అలాంటి పరిస్థితులు మన కళ్ళముందే కదలాడాలి....
మీ..రచన: శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. చరవాణి 9347042218.

## ఎమ్మెల్యే పాయం,ని మర్యాదపూర్వకంగా కలిసిన మణుగూరు నూతన తాసిల్దార్ అద్దంకి నరేష్..



**మణుగూరు, జనసందేశం, మే 22:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు తాసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల గుచ్చాన్ని అందజేసిన మణుగూరు నూతన తాసిల్దార్ అద్దంకి నరేష్ , శుభాకాంక్షలు తెలియజేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు

- జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్
- సంఘాన్ని బలోపేతం చేయండి
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**జగిత్యాల,జనసందేశం,మే 22:**
రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న,పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు. సన్నాహక కమిటీ ఏర్పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు(సూర్య), ఎ. కిషన్ రెడ్డి(ప్రజాపక్షం), ఆర్.శ్రీనివాస్(మనం), రాగం రమేష్(నేటి కేసరి), ఎ.లింగారెడ్డి(పృధ్వీ న్యూస్)సభ్యులుగా ఉన్నారు.

# జర్నలిస్టులకు అండగా నిలుస్తాం...

- బెదిరింపు చర్యలు మానుకోవాలి...
- జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు ఖదీర్, కృష్ణ...

**కూసుమంచి, జనసందేశం మే 22..**
జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరిస్తూ,అన్ని విధాలు అండగా నిలుస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి,జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, జక్కంపూడి కృష్ణ పేర్కొన్నారు. గురువారం కూసుమంచి రైతు వేదిక భవనంలో కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ముదిగొండ మండలాలకు చెందిన పలువురు జర్నలిస్ట్ లు యూనియన్ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ.....జర్నలిస్టులు ఎవరికీ నచ్చిన యూనియన్ లో వారు కొనసాగవచ్చునని, ఏ యూనియన్ లో ఉండాలనేది వారి వ్యక్తిగత అంశమని, జర్నలిస్టుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే విధంగా కొన్ని యూనియన్లు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. అటువంటి యూనియన్లకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదిరిస్తూ,బెదిరిస్తూ ఎంతో కాలం జర్నలిస్టులను చెప్పుచేతల్లో ఉంచుకోలేమన్నారు. జర్నలిస్ట్ సోదరులు ఫెడరేషన్ లో సభ్యత్వం పొందేందుకు వస్తున్న క్రమంలో ఆయా జర్నలిస్ట్ సంఘాల నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ పోరాట స్ఫూర్తితో జర్నలిస్టులు తమ సంఘం వైపు ఆకర్షితులవుతున్న నేపథ్యంలో వక్రమార్గంలో నియంత్రించే చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారనే కారణంతో ఏ ఒక్క జర్నలిస్ట్ నైనా విధుల నుంచి తొలగిస్తే... అవసరమైతే యాజమాన్యాలతో మాట్లాడి వారికి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించాల్సిన యూనియన్లు



ఇలాంటి కుట్రపూరిత వైఖరితో జర్నలిస్టులను నియంత్రించడం ఇకమీదట సాగనీయమన్నారు. త్వరలో తమ సంఘం జిల్లా మహాసభను అంగరంగ వైభవంగా నిర్వహించుకొనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తమ ఫెడరేషన్ ముందుకు సాగుతోందని చెప్పారు. ఐక్యత, క్రమశిక్షణ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం అంశాలలో ఫెడరేషన్ చూపుతున్న చొరవతో టీడబ్ల్యూజేఎఫ్ ను ఆదరించేందుకు జర్నలిస్టు లోకం సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను సవివరంగా వివరించారు. ఆయా పత్రిక, చానళ్ల లలో తమ జిల్లా ప్రతినిధుల ఒత్తిడిలతోనే తమ హక్కులు కాలరాయ బడుతున్నాయని వస్తున్న ప్రచార మాధ్యమాల సమాచారాలు తమను విస్మయానికి గురి చేశాయని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నికార్సుగా పాటుపడేది టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అభివర్ణించారు. జర్నలిస్టుల ఆరోగ్య, పిల్లల విద్యాపరమైన అంశాల్లో టీడబ్ల్యూజేఎఫ్ చూపుతున్న చొరవపై ప్రశంసలు అందుకుంటోందని చెప్పారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు, ఆర్మీ వీరులకు, అమరవీరులకు సమావేశం సంతాపం ప్రకటించింది. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కూరపాటి గోపి, యెగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, కొత్త యాకేశ్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు,ఎస్ కే జానీపాష,కె. వెంకటేశ్వరరావు, పెంద్ర అంజయ్య, యాస లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి,కొల్లి హరీష్,ఎస్ గోవిందరెడ్డి, కర్ణబాబు, దానవీరకర్ణ, వడ్డెబోయిన వెంకయ్య,కే సతీష్, వెంకటేశ్వర్లు, సంతోష్,రాజేష్, గోవింద్ వెంకట్, వేముల జనార్ధన్, పోశం నాగార్జున, మెడవరపు రాంబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా... మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి...



**కూసుమంచి, జనసందేశం మే 22.....**
మృతుల కుటుంబాలకు అర్థిక చేయూతను అందించేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొంగులేటి ఆత్మీయ భరోసా ను గురువారం కూసుమంచి మండలంలోని 12 గ్రామాల్లో 18 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇటీవలే పలు కారణాలతో కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున అర్థిక సహాయం చేస్తానని పేర్కొన్నారు. దానిలో భాగంగా మండలంలో గట్టుసింగారం 1, కూసుమంచి 2, జీళ్ళచెర్వు1
గురువాయిగూడెం 2, మల్లేపల్లి 1, కోక్య తండ 2,
జెక్కేపల్లి 1, హిరమాన్ తండా 1, నాయకన్ గూడెం1, పోచారం 3, దుబ్బ తండ 1, మంగళ్ తండా 2,మొత్తం12 గ్రామాల్లో 18 కుటుంబాలకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తారని అన్నారు. చనిపోయిన వ్యక్తులకు ప్రగాడ సంతాపం తెలిపారు.వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్తియా సెట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ హాఫీజుద్దిన్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్,మండల నాయకులు
రామసహాయం వెంకట్ రెడ్డి,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, బజ్జూరి. వెంకటరెడ్డి,ఎడవల్లి ముత్తయ్య, రమేష్ రెడి , కంచర్ల సుధీర్ రెడ్డి,లింగారెడ్డి, భీష్మ చారి,వీరన్న, గంగన్న,చెన్ను వెంకటరమణ, అయిత గాని నాగేశ్వరరావు, మొక్క ఉపేందర్, జర్పుల. శ్రీనివాస్ , చాట్ల. సత్యనారాయణ, నెల్లూరి వీరభద్రం, వీరారెడ్డి, మునిగంటి రాములు, వాక. సుధారాణి, వీరభద్రం, గోవిందు,చందర్, పాండ్యా శ్రీను,ఎండీ.అహ్మద్ అలీ, జనార్ధన్ గౌడ్, కొండా మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## జల వాయు విహార్ కాలనీ లో సిసి రోడ్డు నిర్మాణ పనులు





**జనసందేశం మే 22.....**
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ లో షుమారు 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంలో భాగంగా అబ్దుల్ కలాం పార్కు రోడ్డు లో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం మరియు కాలనీ వాసులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళు తు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమాల దిక్సూచి పర్స సత్యనారాయణ

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి.**




**జనసందేశం మే 22.....**
పర్స సత్యనారాయణ కార్మిక ఉద్యమాల దిక్సూచి అని సిఐటియు సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామిని గోపాలస్వామి అన్నారు. గురువారం రోజున కార్మిక కర్షక భవనంలో పర్స సత్యనారాయణ గారి పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ అమరజీవి వరస సత్యనారాయణ 1924 లో గుంటూరు జిల్లాలో జన్మించి అతి చిన్న వయసులోనే కార్మిక ఉద్యమ అవసరాల రిత్యా కొత్తగూడెం సింగరేణి లో ఉద్యోగ చేరి సింగరేణి యూనియన్ ఏర్పాటుకు కృషి చేశాడు ట్రేడ్ యూనియన్ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ 1947 నుండి 1957 వరకు ఔరంగాబాద్ జైల్లో జైలు జీవితాన్ని గడిపారు.అనంతరం సిఐటియు ఏర్పాట్లు కీలక భూమిక పోషించి అనేక ఉద్యమాలు నిర్వహించారు . ఎమ్మెల్యేగా కూడా పని చేశారు నేటితరం కార్మిక వర్గం నాయకులకు పర్స సత్యనారాయణ ఒక దిక్సూచి లాగా ఉంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జాలిగకు శిరీష, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు బత్తుల అభిషేక్, ఆముదాల రంజిత్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భరత్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

**- సిబ్బందికి పలు సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్...**




**జగిత్యాల, జనసందేశం, మే22:**
కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తెలిపారు. నిన్న అర్ధరాత్రి సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు మరియు సిబ్బందికి సూచనలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేపట్టారు.

## అతి పురాతనమైన హనుమాన్ దేవాలయం మరమ్మత్తులు





**జనసందేశం మే 22.....**
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ లోని అతి పురాతనమైన హనుమాన్ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో సొంత నిధులతో గుడి మరమ్మత్తులు మరియు ప్రహరీ గోడ నిర్మాణం ధ్వజస్తంభం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే ఫిరోజ్ గూడ లోని ముఖద్వారం కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ అత్యంత పురాతనమైన హనుమాన్ దేవాలయం ఈ విధంగా శిథిలావస్థకు చేరడంతో భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు దేవాలయం మరమ్మత్తులు చేసి ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్నామని ,అలాగే ప్రహరీ గోడ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని, తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సొంత నిధులతో మరియు గ్రామస్తులు సహకారంతో అతి పురాతనమైన కూకట్పల్లి రామాలయం పునర్నిర్మించుకున్నామనీ ,అలాగే నియోజకవర్గంలోని పురాతన దేవాలయాలకు తన వంతు సహాయం చేస్తూ భగవంతుడు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా నని ఆనందం వ్యక్తం చేశారు .అంతేకాకుండా ఒక ఊరిలో దేవాలయం బాగుంటే ఆ ఊరి ప్రజల సుభిక్షంగా ఉంటారని ,అందుకనే నిత్య పూజలతో దేవాలయాలు కళకళలాడితే సిరిసంపదలతో, సుఖ సౌఖ్యాలతో గ్రామాలు కలకలాడుతాయని అన్నారు.. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న తాటి

**దమ్మపేట, జనసందేశం, మే 22:**



మండల కేంద్రంలో వినాయక ఫంక్షన్ హాల్ నందు చవ్వా వెంకటేశ్వరరావు(వెంకట్)-రమాదేవి దంపతుల కుమార్తె మానస వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, కేవీ సత్యనారాయణ, యార్లగడ్డ బాబు, మోరహరి రాంబాబు, పానుగంటి రాంబాబు, శ్రీధర్, అడప దొరగారు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మా నీటి సమస్యను జర పట్టించుకోండి సారు....!



**భద్రాద్రి కొత్తగూడెం,జనసందేశం, మే 22:**
అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో మారుతి నగర్ లో గత పది రోజుల నుంచి మంచినీటి సమస్య రావడంతో ఎవరికి చెప్పుకో లో మాకు తెలియదు అంటూ రోడ్డుపై ధర్నా చేపట్టారు అనంతరం రోడ్డుపై వాహనాలకు నిలిచి పోవడంతో అక్కడికి పోలీస్ సిబ్బంది వచ్చి వాళ్ల సమస్య గురించి మాట్లాడి మున్సిపల్ కమిషనర్ దగ్గరకు వెళ్లి మాట్లాడండి అని చెప్పి వాహనాలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**జనసందేశం మే 22.....**
మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామంలో రామాలయం దగ్గర హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అనంతరం పుప్పాల ఆకాష్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి హిందువుల పండుగ,నేడు హనుమంతుని జన్మదినం.హనుమంతుని జన్మకథను స్మరించుకుంటూ, ఆయనకు అంకితమైన పనులు చేస్తారు. హనుమంతుడు రాముని భక్తుడిగా,బలం,భక్తికి ప్రతీకగా హిందువులచే గౌరవించబడతాడు పురాణాల ప్రకారం, హనుమంతుడు తల్లి అంజన,తండ్రి కేసరి కి జన్మించాడు. వాయుదేవుని అనుగ్రహంతో జన్మించినందున, హనుమంతుడిని వాయుసుతుడు అని కూడా అంటారు. హనుమంతుడు పుట్టినప్పుడు దివ్యతేజస్సు కలిగి ఉన్నాడు.అందుకే అతనిని అంజనీపుత్రుడు అని కూడా పిలుస్తారు.హనుమాన్ జయంతి ప్రాముఖ్యతలు హనుమాన్ జయంతి రోజున, హనుమంతుని ఆలయాలకు వెళ్ళి పూజలు చేస్తారు. కొంతమంది ఉపవాసం ఉండి, హనుమాన్ చాలీసా పఠనం చేస్తారు.హనుమంతుడు భక్తులకు బలం,ధైర్యం మరియు రక్షణ ఇస్తాడని నమ్ముతారు. ఈ పండుగ భక్తి మరియు సేవ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది అన్నారు.హనుమాన్ జయంతి వైశాఖ శుద్ధ దశమి నాడు జరుపుకుంటారు. ఈ సంవత్సరం (2025) మే 22న హనుమాన్ జయంతి లో భాగంగా భక్తులందరూ పాలాభిషేకం, నీలాభిషేకం, భక్తాభిషేకం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.